క్లుప్తంగా

కేశంపేట ఎస్‌ఐగా లింగం బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ లింగం

కేశంపేట: కేశంపేట నూతన ఎస్‌ఐగా కుప్పగిరి లింగం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అత్తాపూర్‌లో విధులు నిర్వహించిన కుప్పగిరి లింగం కేశంపేటకు, ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహించిన ఎస్‌ఐ వరప్రసాద్ కడ్తాల్‌కు బదిలీ అయ్యారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ విషయంలో అందరూ సహకరించాలని ఎస్‌ఐ లింగం కోరారు.

పెంపుడు జంతువుల పరిరక్షణకు కృషి

పశువైద్యురాలు స్ఫూర్తి



జంతు సంక్షేమంపై అవగాహన కల్పిస్తున్న స్ఫూర్తి

కొత్తూరు: పెంపుడు జంతువులను ప్రతిఒక్కరూ పరిరక్షించాలని మండల పశువైద్యాధికారి స్ఫూర్తి పేర్కొన్నారు. కొత్తూరు పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆమె 'జంతు సంక్షేమం, సంరక్షణ' చట్టాలపై అవగాహన కల్పించారు. వీధి కుక్కలతో పాటు జంతువుల పట్ల ప్రతీ పౌరుడు బాధ్యతతో మెలిగి వాటి సంరక్షణ విషయంలో గల చట్టాలను తెలుసుకోవాలని సూచించారు. వీధి కుక్కలు కరిచినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అంగోర్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

ఎన్కెపల్లి మాజీ సర్పంచ్ చందన



ప్రారంభించిన మాజీ సర్పంచ్ చందన

మొయినాబాద్ రూరల్: చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి సహకారంతో ఎన్కెపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎన్కెపల్లి మాజీ సర్పంచ్ చందనచంద్రయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎన్కెపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాపుటేజీలను ఆమె గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి సొంత నిధులతో 37 సీసీ కెమెరాలు, ఎల్‌ఈడీ టీవీ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వారు రంజిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జెల్లల వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గానికి ఘన సన్మానం



నర్సప్పగూడ గ్రామ పంచాయతీ కార్యవర్గాన్ని సన్మానించిన నాయకులు

నందిగామ: మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం పూర్తయిన సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాజీ సర్పంచ్ గోవిందు అశోక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా గ్రామస్తులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారం, వార్డు సభ్యులు, గ్రామస్తులు గ్రామాభివృద్ధికి సహకరించారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాట్న శేఖర్, వార్డు సభ్యులు సత్యనారాయణ, కృష్ణ, సంతోష, సత్యం, ఎంపీటీసీ కలమ్మ, పంచాయతీ కార్యదర్శి జానకీ రాం, పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రత్యేక పాలన షురూ



ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ క్రిష్టయ్య



బాకారంలో బాధ్యతలు చేపడుతున్న తహసీల్దార్ గౌతమ్‌కుమార్



కొత్తపేట సర్పంచ్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ అజీంఅలీ

చేవెళ్ల: గ్రామాల్లో సర్పంచుల పదవికాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. శుక్రవారం నుంచి ప్రత్యేకాధికారులుగా వారికి కేటాయించిన గ్రామాల్లో అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. చేవెళ్ల మండలంలో 37 పంచాయతీలకు 16 మంది గెజిటెడ్ అధికారులను నియమించారు.

గ్రామాల వారీగా ప్రత్యేకాధికారులు వీరే....

బి. హిమబిందు (ఎంపీడీఓ) ఆలూరు, అంతారం, హస్తేపూర్‌కి, బి.కిష్టయ్య (తహసీల్దార్) చేవెళ్ల, కేసారం, ఇబ్రహీంపల్లికి, పి.విఠలేశ్వర్‌జీ (ఎంపీఓ) అల్లవాడ, గుండాల, మల్లారెడ్డిగూడలకు, ఎం.శోభారాణి (సీడీపీఓ) ముడిమ్యాల, మల్కాపూర్, రావులపల్లికి, జి. తులసీ (ఏఓ అగ్రికల్చర్) పామెన, చనువెల్లి, బస్తేపూర్‌లకు కేటాయించారు. సీహెచ్. చైతన్య (ఏఓ టెక్నికల్ అగ్రికల్చర్) తంగడపల్లి, కౌకుంట్లకు, ఎల్. వెంకటయ్య (ఎఎస్‌డబ్ల్యుఓ) ఊరేళ్ల, దేవునిఎర్రవల్లికి, వి.శిరీష (వెటర్నరీ డాక్టర్) పలుగుట్ట, కందవాడకు, ఎం. దేవేందర్‌రెడ్డి (వెటర్నరీ డాక్టర్) కమ్మెట, గొల్లగూడకు, బి.సుదర్శన్‌రెడ్డి (డీఏఓ) దామరగిద్ద, మిర్జాగూడలకు, ఎస్.చంద్రశేఖర్, (ఏఈఈ ఆర్‌అండ్‌బీ) దేవరంపల్లి, రేడీఘనాపూర్‌లకు ఎస్.ఫక్రూనీషా (ఏఈఈ ఇరిగేషన్) ఖానాపూర్, నాంచేరికి, వై. గీతస్రవంతి (ఏఈఈ) మిషన్‌భగీరథ, కుమ్మెర, గొల్లపల్లిలకు, కె.రాకేశ్ (డిప్యూటీ తహసీల్దార్) న్యాలట, రామన్నగూడకు కేటాయించారు. బి.వినయ్ (డిప్యూటీ తహసీల్దార్) ఎన్కెపల్లి, ఈర్లపల్లికి, ఎన్.రాజేందర్ (డిప్యూటీ తహసీల్దార్) సింగప్పగూడ, తలారానికి బాధ్యతలు తీసుకున్నారు.

కొత్త అధికారులు వీరే..

- చేవెళ్లలో ప్రత్యేకాధికారులుగా 16 మంది గెజిటెడ్ ఆఫీసర్లు
- మొయినాబాద్ మండలంలో 28 గ్రామ పంచాయతీలకు 14 మంది
- బాకారం ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ గౌతమ్‌కుమార్
- కేశంపేటలో 29 గ్రామాలకు 13 మంది గెజిటెడ్ అధికారుల నియామకం

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: మొయినాబాద్ మండలంలో 28 గ్రామ పంచాయతీలకు 14 మంది ప్రత్యేక అధికారులు నియమించపడ్డారు. చిలుకూరు, అప్పోజిగూడకు మండల అభివృద్ధి అధికారి సంధ్య, అజీజ్‌నగర్, బాకారానికి తహసీల్దార్ గౌతమ్ కుమార్, టోల్‌కట్ట, ఎత్‌మార్‌పల్లికి మండల డిప్యూటీ తహసీల్దార్ వినోద్, హిమాయత్‌నగర్, ముర్తుజాగూడకు మండల వ్యవసాయ అధికారి రాగమ్మ, చిన్నమంగళారం, మేడిపల్లికి మండల విద్యాధికారి వెంకటయ్య, మొయినాబాద్, సురంగల్‌కు మండల ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దమంగళారం, ఎల్కగూడకు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శివకుమార్, ఎన్కెపల్లి, నాగిరెడ్డిగూడకు పీఆర్ ఏఈ ఆశాజ్యోతి, కేతిరెడ్డిపల్లి, అప్పారెడ్డిగూడకు మండల పశువైద్య అధికారి శ్రీలతరెడ్డి, అమ్డాపూర్, కాశీంబౌలికి పశువైద్య అధికారి దేవిరెడ్డి, వెంకటాపూర్, నక్కలపల్లికి మండల వీఏఎస్ అహ్మద్, కనకమామిడి, శ్రీరామ్‌నగర్‌లకు మండల ఏఈ జి.లక్ష్మి, రెడ్డిపల్లి, కుతబ్బుద్దీన్‌గూడలకు ఏఈ పీఆర్ రమ్య, చందానగర్, మోత్కుపల్లిలకు ఏఈ ప్రియాంకలను ప్రభుత్వం నియమించింది.

కేశంపేట: 29 గ్రామ పంచాయతీలకు 13 మంది గెజిటెడ్ అధికారులను కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రత్యేకాధికారులుగా వారు సర్పంచుల నుంచి బాధ్యతలు స్వీకరించారు. రవిచంద్రకుమార్‌రెడ్డి (ఎంపీడీఓ) కేశంపేట, సుందరపూరానికి, తహసీల్దార్ అజీంఅలీ కొత్తపేట, బైర్కాన్‌పల్లి, తొమ్మిదిరేకుల, నిర్దవెల్లికి ఎంపీఓ నర్సింలు నియమించబడ్డారు. శిరీష (వ్యవసాయ అధికారి) కాకునూర్, కొండారెడ్డిపల్లికి, మాధవి (ఎఈ ఇరిగేషన్)చౌలపల్లి, సంతాపూర్, కొనాయపల్లి గ్రామాలకు, భూపాల్ (ఎఈ పంచాయతీరాజ్) లేమామిడి, బోధునంపల్లి, లింగంధనలకు, మనోహర్ (విద్యాధికారి)వేములనర్వ, చింతకుంటపల్లికి కేటాయించారు. గీత (ఎఈ ఇరిగేషన్), అల్వాల, మంగళిగూడ, పాటిగడ్డలకు, నాగమణి (ఎఈ మిషన్ భగీరథ) పాపిరెడ్డిగూడ, తూర్పుగడ్డతండాకు, కుసుమ (ఎఈ మిషన్ భగీరథ) ఎక్లాస్‌ఖాన్‌పేట, పాల్కొనిగుట్టతండాకు, గీత (నాయబ్ తహసీల్దార్) సంగెం, పుట్టోనిగూడలకు, నివేదిత (మండల పశువైద్యాధికారి) ఇప్పలపల్లి, దత్తాయపల్లిలకు, సబిత (పశువైద్యాధికారి) పోమాల్‌పల్లి, దేవునిగుడతండాకు కెటాయించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

శంషాబాద్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి



హెల్మెట్‌పెడుతున్న ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి

షాద్‌నగర్ రూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని శంషాబాద్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆదానీ కనెక్స్ డాటా సెంటర్ సౌజన్యంతో ఎలికట్ట చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఎస్‌ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం హెల్మెట్లు ధరించకకుండా వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల్లో 50శాతం మంది మరణించారని గుర్తు చేశారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్‌లు చేయొద్దని ఆయన సూచించారు. మద్యం తాగి వాహనాలను నడపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బాలు నాయక్, ఆదానీ కంపెనీ ప్రాజెక్టు మెనేజర్ రంధన్‌కుమార్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ సైదులు పేర్కొన్నారు. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో దుకాణాదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని దుకాణాల ఎదుట ఇష్టాను సారంగా ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాహన దారులు, దుకాణాదారులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'తో వలసలు నివారించొచ్చు



కేక్ కట్ చేస్తున్న డీఆర్‌డీఓ ప్రభాకర్

ఇబ్రహీంపట్నం: జాతీయ ఉపాధి హామీ పథకంతో వలసలను నివారించవచ్చని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పార్లమెంట్‌లో ఆమోదం పొంది చట్టంగా రూపొందించుకున్న నేపథ్యంలో శుక్రవారం రాయపోల్ గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ఫిబ్రవరి 2, 2005లో వచ్చిందన్నారు. ఈ చట్టంతో కూలీలు పనికొరే హక్కు పొందారన్నారు. ఈ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర భేష్

రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ మహిళా అధ్యక్షురాలు శోభావెంకట్‌రెడ్డి



పంచాయతీ కార్మికులు, ఆశావర్కర్లు, మహిళా సంఘాల అధ్యక్షులను సన్మానించిన శోభావెంకట్‌రెడ్డి

మొయినాబాద్ రూరల్: గ్రామ పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర భేష్ అని రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ మహిళా అధ్యక్షురాలు, కేతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శోభావెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కేతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శోభావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు, గ్రామంలోని మహిళా సంఘాల అధ్యక్షులకు, వాటర్‌మెన్‌లకు, గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక పాలన అధికారిగా విచ్చేసిన మండల పశువైద్య అధికారి శ్రీలతరెడ్డిని వారు సన్మానించారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శి తారాబాయి శోభావెంకట్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా శోభావెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ఐదు సంవత్సరాల పాటు పంచాయతీ కార్మికులు, సిబ్బంది సహకరించడంతోనే కేతిరెడ్డిపల్లి గ్రామం పారిశుద్ధ్యంలో ఆదర్శవంతంగా నిలిపామన్నారు. సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సిద్ధయ్య, మాజీ వార్డు సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మొయినాబాద్: మండల పరిధిలోని పెద్దమంగళారం, అప్పారెడ్డిగూడ, చిన్నషాపూర్ గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని సెక్షన్ ఏఈ రాజేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా పెద్దమంగళారం ఫీడర్, చిన్నషాపూర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, అప్పారెడ్డిగూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలి

సీపీఐ జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు మంజుల



మాట్లాడుతున్న మంజుల

చేవెళ్ల: మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని సీపీఐ జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యు రాలు వడ్ల మంజుల అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని భూపోరాట కేంద్రమైన సీపీఐ కాలనీ–2లో శుక్రవారం మహిళా సమాఖ్య మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. దేశంలో ఎక్కడ చూసినా మహిళలపై ఎదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. కాబట్టి మహిళలు బాగా చదువుకొని అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె రామస్వామి, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మహిళా సంఘం నాయకురాలు విజయమ్మ, లలిత, లత, సుగుణమ్మ, నర్సింలు, యాదగిరి, ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే మహిళలకు ఆదర్శం

షాబాద్: విద్యార్థులు సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అంబేద్కర్ పూలే అవార్డు గ్రహీత కడమంచి నారాయణదాసు, ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్ గూడూర్ శ్రీను పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సావిత్రిబాయిపూలే విగ్రహానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాచ్చతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే సమాజ అభివృద్ధికి చేసిన సేవలు నేటి తరం మహిళలకు ఆదర్శం అని పేర్కొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దని, అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రంగంపల్లి, మొగిలిగిద్ద, ఎల్లంపల్లి, కందివనం, దేవునిపల్లి, అయ్యవారిపల్లి, ఉప్పరిగడ్డ, చించోడ్, పీర్లగూడ, దొంతికుంట తండాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని చెప్పారు. తాము అధికారంలో ఉన్నా, లేకున్నా ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, నారాయణరెడ్డి, శ్రీశైలం, భీష్వ రామకృష్ణ, కందివనం సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేయొద్దు

మాజీ సర్పంచ్ ప్రభాకర్



ప్రొటోకాల్ వివరాలను మీడియాకు చూపుతున్న మాజీ సర్పంచ్ ప్రభాకర్

కొత్తూరు: నిరాధార ఆరోపణలు చేయొద్దని కొత్తూరు జెడ్పీటీసీ ఎమ్మె శ్రీలతకు ఎస్‌బీపల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ చెప్పారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన శుక్రవారం పలువురు నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ఎస్‌బీపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనుల శిలాఫలకాన్ని తనతో పాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించినట్లు తెలిపారు. జెడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి, జెడ్పీటీసీలకు సమాచారం ఇచ్చిన తర్వాతనే ప్రారంభ తేదీని ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు. తన సర్పంచ్ పదవీ కాలం ముగిసిన తర్వాత పనులను ప్రారంభించాలనే ఉద్దేశంతోనే జెడ్పీటీసీ చివరి నిమిషంలో కార్యక్రమాన్ని రద్దు చేయడానికి ఆమె ప్రయత్నించిందన్నారు. అప్పటికే ఎమ్మెల్యే, ఇతర ప్రముఖులు హాజరు కావడంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ విషయంలో అసలు నిజాన్ని దాచి కార్యక్రమానికి హాజరు కావాలని సమాచారం ఇచ్చిన ఇవ్వనట్లు మాట్లాడడం వారి వ్యవహార తీరుకు నిదర్శనమన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే అన్ని కార్యక్రమాల్లో రాజకీయాలు, పార్టీలకు అతీతంగా తప్పని సరిగా ప్రొటోకాల్ పాటించాలని తమకు నిర్దేశం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తను సర్పంచ్ హోదాలో గత ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు వినతిపత్రం అందజేస్తే అతడి చేతిలో నుంచి జెడ్పీటీసీ లాక్కొని చింపేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. గ్రామం నుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిని అభివృద్ధి చేయాలని తాను కోరితేనే మాజీ ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ఇప్పటికైనా స్నేహపూర్వక వాతావరణంలో గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, కర్రొళ్ల సురేందర్, సురేష్‌గౌడ్, నవీన్‌చారి, రాందాస్ నాయక్, నర్సింహ్మా, బుగ్గ శ్రావణ్, పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మాజీ సర్పంచ్ బండారి శైలజ



ప్యాడ్‌లు అందజేసిన నారాయణదాస్, శైలజ

చేవెళ్ల: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ సర్పంచ్ బండారి శైలజ పేర్కొన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో శుక్రవారం కాంగ్రెస్ డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి జన్మదినం సందర్భంగా దాత కడమంచి నారాయణదాస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే విద్యార్థులు ఎందులో తక్కువ కాదని నిరూపించేలా బాగా చదువుకోవాలని సూచించారు.

గుండాల పాఠశాలకు జిరాక్స్, ప్రింటర్ అందజేత..

మండలంలోని గుండాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన ఎంపీటీసీ తిప్పని సుజాతశివారెడ్డిల కుమారుడు తిప్పని కాంతారెడ్డి జిరాక్స్ కమ్ ప్రింటర్ మిషన్ పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ, ఎస్‌ఎంసీ చైర్మన్ యాదగిరిలకు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం ఎప్పుడు అందిస్తానని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: పేద విద్యార్థులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కడమంచి నారాయణదాసు పేర్కొన్నారు. షాబాద్ మండల పరిధిలోని మోడల్ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 9.5 మార్కులు సాధించే వారికి 5 సంవత్సరాల వరకు తను కాలేజ్ ఫీజు చెల్లిస్తానన్నారు. దీనికి స్పందించిన ఉపాధ్యాయుల నారాయణదాసును అభినందించారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

సర్పంచుల సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాఘవరెడ్డి



రాఘవరెడ్డిని సన్మానించిన వివిధ సంఘాల నాయకులు

మొయినాబాద్ రూరల్: గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతోనే కృషి చేశానని జిల్లా సర్పంచుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బాకారం మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బాకారం గ్రామంలో పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్టం అందరికీ రాదని ఇది కొందరికే లభిస్తుందన్నారు. బాకారం గ్రామ ప్రజలు తనను గెలిపించి గ్రామానికి ఐదు సంవత్సరాల పాటు సేవ చేసే అదృష్టాన్ని కల్పించారన్నారు. ఈ విషయంలో ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, చంటిబాబు, వడ్డె రాజు, శ్రీనివాస్‌గౌడ్, భిక్షపతిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు రానీయొద్దు

ఎంపీడీఓ వెంకయ్యగౌడ్



మాట్లాడుతున్న వెంకయ్య గౌడ్

శంకర్‌పల్లి: ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రానియొద్దని శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్యగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టిన వివిధ శాఖల అధికారులతో, పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గీత, తహసీల్దార్ సురేందర్, ఉప తహసీల్దార్ ప్రియాంక, ఇరిగేషన్ డీఈ పరమేశ్వర్, ఏఈ రాధిక, ఏఓ సురేష్ బాబు, పంచాయతీరాజ్ ఏఈ యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.